# ధర్మా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- గిరిజనుల సంక్షేమానికి విశేషమైన కృషి
- రిజర్వేషన్ కల్పించాలని బంజారా పోరు బాట పేరుతో పాదయాత్ర
- చనిపోయే వరకూ పార్టీ పూర్తికాలం కార్యకర్తగా, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ధర్మ
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ధర్మా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు
- కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన తమ్మినేని



**కొత్తగూడెం, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

గిరిజన సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి గుగులోత్ ధర్మా (69) ఆదివారం రాత్రి 11.30 గంటలకు అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ధర్మా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ప్రత్యేకంగా గిరిజనుల సంక్షేమం కోసం ఆయన విశేషమైన కృషి చేసారని అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని బంజారా పోరు బాట పేరుతో పాదయాత్ర చేసారన్నారు. తాను చనిపోయే వరకూ పార్టీ పూర్తికాలం కార్యకర్తగా, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసారని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు వ్యక్తిగతంగానూ, కుటుంబంతోనూ ప్రేమ, ఆప్యాయతలతో మెలిగే వారనీ అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారణ వ్యక్తం చేస్తూ, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటిస్తుందన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ ఎర్రజెండా కప్పి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. భౌతికకాయం సందర్శించిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు,ఎజె రమేష్, ఖమ్మం జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి,లిక్కి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,దొడ్డా లక్ష్మీనారాయణ, భూక్యా రమేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జునుమాల నగేష్ ,ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం, కోనేరు చిన్ని టీఆర్ఎస్ జిల్లా నాయకులు,డి. వెంకటేశ్వరరావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్,ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,ఎస్ లక్ష్మీ, పార్టీ మండల కార్యదర్శులు వీర్ల రమేష్, చిరంజీవి నాయుడు,ఎంఏ నబీ,కొండబోయిన వెంకటేశ్వర్లు, యూ నాగేశ్వరరావు, యాసా నరేష్ ,మండల నాయకులు జిల్లా నాయకులు చందర్ రావు ,మధు ,ప్రజాసంఘాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ధర్మ మృతికి ఎమ్మెల్యే వనమా సంతాపం

అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా సీనియర్ నాయకుడు గుగులోతు ధర్మ పార్థివ దేహాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సందర్శించి, ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వనమా వెంట చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసుల వెంకట్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, టీబీజీకేస్ నాయకులు ఎండి రజాక్, సత్యనారాయణ, పెయింటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క రూపాయి ఇచ్చి.. మీ మద్దతు తెలపండి

- ఐదేళ్లపాటు ఒక్క రూపాయి తీసుకోకుండా సేవకుడిగా పని చేస్తా..
- నినాదానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఓటర్లు
- వినూత్న రీతిలో ఓటు అభ్యర్థించిన కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్



**కొత్తగూడెం, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

ఓటరు దేవుళ్ళారా.. మీ మనిషిగా మీ ముందుకు వస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త మార్పు తెచ్చేందుకు చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ ఒక రూపాయి ఇచ్చి మీ ఓటు మద్దతు తెలపండి. ఐదేళ్లపాటు ఒక్క రూపాయి తీసుకోకుండా సేవకుడిగా పని చేస్తా అంటూ ఆజాద్ అధికార సేన పార్టీ బలపరుస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని చిన్న బజార్ పెద్ద బజారులలో సోమవారం వినూత్న రీతిలో తన ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఓటర్లను ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి ఓటు పొందిన పెద్దలు కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో ముఖం చాటేసారని స్వార్థపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి నిస్వార్థంగా సేవ చేసే సేవకుడిగా చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను మీ అమూల్యమైన ఓటు ఒక్క రూపాయి ఇచ్చి మద్దతు తెలిపి తనను గెలిపించాలని కోరారు. మీరు ఇచ్చే ప్రతి రూపాయికి జవాబుదారీగా ఉంటానని స్వతంత్ర అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించి తనను అసెంబ్లీ మెట్లు ఎక్కించాలని అభ్యర్థించారు. కొత్తగూడెం నియోజక వర్గాన్ని ఎంతోమంది నేతలు పాలించడం మనం చూశాం అభివృద్ధిలో అనేక ప్రాంతాలు ఆమడ దూరంలో ఉన్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా అనేక సమస్యలు నేటికీ వెక్కిరిస్తున్నాయి. ఈ దుస్థితి నుంచి ప్రజలను కాపాడాలంటే సరికొత్త మార్పు తేవాలంటే ఓటర్ దేవుళ్ళు ఇచ్చే ఓటు తీర్పుతో మన భవిష్యత్తును మార్చుకుందాం సరికొత్త మార్పును తెచ్చుకుందాం అంటూ ఇమంది ఉదయ్ కుమార్ అన్ని వర్గాల ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కొత్తవారికి అవకాశం కల్పించాలని ప్రజల ఆలోచిస్తున్నారని ఉదయన్నకే మా సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఓటర్ దేవుళ్ళు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో ఉదయ్ కుమార్ వెంట ఆయన సతీమణి కృష్ణవేణి, ఇమంది గణేష్, సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు, దశరథ్ రజువ, కమల్ ,రాకేష్ బిర్రు నరసింహారావు, ఆజాద్ అధికార సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లూరి అనూష గరిమెళ్ళ పాడు గిరిజనం తదితరులు పాల్గొన్నారు.





# జనసేన అభ్యర్థిగా లక్కినేని..?

- కొత్తగూడెం బరిలో నిలిచేందుకు తీవ్ర కసరత్తు
- పొత్తులో భాగంగా బిజేపి మద్దతుతో పోటీలో నిలిచేందుకు వ్యూహం
- నేడు నామినేషన్ దాఖలు చేయనున్న లక్కినేని సురేందర్..?
- ఎలాగైనా పోటీలో నెగ్గేందుకు అస్త్రశస్త్రాలు
- బీఆర్ఎస్ అసంతృప్త నేతలకు గాలం..!

**కొత్తగూడెం, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గ బిజేపీ బలపర్చిన జనసేన అభ్యర్థిగా లక్కినేని సురేందర్ పోటీలో ఉండబోతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌తో బిజేపీ పార్టీ పెద్దలు సుదీర్ఘ సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్రంలో 9 స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించారు. దీనిలో భాగంగా కొత్తగూడెం టికెట్ సైతం జనసేన పార్టీకే కేటాయించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటే పోటీ చేసేందుకు అవకాశం రాదనుకున్న సీనియర్ నాయకులు లక్కినేని సురేందర్ బిజేపీలో చేరగా,



జనసేన - బిజేపి పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడంతో తిరిగి జనసేన పార్టీలో చేరారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో పార్టీ తెలంగాణ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో ఆయన జనసేన నుంచి బరిలో ఉండబోతున్నట్టు విశ్వసనీయ సమాచారం. అంతే కాదు మంగళవారం భారీ జనసమీకరణతో జనసేన పార్టీ నుంచి నామినేషన్ కూడా దాఖలు చేయనున్నట్టు వినికిడి. అయితే బీసీ నేతగా, ఎంతో కాలం నుంచి ఈ ప్రాంత వాసిగా ప్రజలకు తన శాయశక్తులా సేవ చేశానని, తన సేవలను గుర్తించి ఒక్క సారి అవకాశం ఇవ్వాలని కోరుతూ కొత్తగూడెం ప్రజలు తనను ఆదరిస్తారన్న భరోసాను వ్యక్తం చేస్తున్నారు జనసేన నాయకులు లక్కినేని సురేందర్. పవన్‌కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు కొత్త నాయకత్వాన్ని స్వాగతిస్తారు..? వారిని లక్కినేని ఏ విధంగా సమన్వయం చేస్తూ ముందుకు సాగుతారో వేచి చూడాలి మరి..!! అయితే జనసేన అభ్యర్థిగా ప్రముఖ డాక్టర్ సైతం బరిలో ఉండబోతున్నారన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అధికారికంగా జనసేన అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తారోనన్న ఆసక్తి కొత్తగూడెం ప్రజల్లో నెలకొన్నది.

**అసంతృప్త నేతలకు లక్కినేని గాలం..**

ఈ ఎన్నికల్లో ఎలాగైనా పోటీలో నిలవాలన్న ఆలోచనతో అడుగులు వేస్తున్న లక్కినేని సురేందర్ తనకు మద్దతు ఇవ్వాలంటూ కొత్తగూడెం నియోజకవర్గంలోని బీసీ నేతలకు గాలం వేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు నియోజక వర్గంలో ప్రజాధరణ కలిగి.. ఎమ్మెల్యే వనమా కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండే బీసీ ముఖ్య మహిళా నేతకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడంతో పాటు ఈ ఎన్నికల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామంటూ ఆఫర్ కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. కాగా బీఆర్ఎస్ పార్టీ అసంతృప్త నేతలతో సైతం సంప్రదింపులు జరుపుతూ వారికి తనవైపునకు తిప్పుకుని ఈ ఎన్నికల్లో విజయ భావుటా ఎగురవేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు లక్కినేని సురేందర్. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి చెందిన కారుకొండ ఎంపీటీసీ భూక్యా స్వాతి సైతం లక్కినేని బాటలో నడుస్తున్నారు. ఇదే బాటలో మరికొంత మంది ప్రజాప్రతినిధులు సైతం వెళ్లేందుకు లక్కినేని రంగం సిద్ధం చేస్తున్నట్టు వినికిడి.







## ఘనంగా జిల్లా స్థాయి జీయర్ స్పోర్ట్స్ ఫెస్టివల్

**పాల్వంచ, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ థర్మల్ రిక్రియేషన్ క్లబ్(టిఆర్‌సి క్లబ్)లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి జీయర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ -2023 బ్యాడ్మింటన్ పోటీలో జూనియర్, సీనియర్ విభాగంలో సింగిల్స్, డబుల్స్ కేటగిరీలో బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. జూనియర్ విభాగంలో రామ్ నచ్చేకేత్, గౌతం, కౌశల్, షయాన్, సీనియర్ విభాగంలో నోయల్, భవ్య చరణ్, లిఖిత్, రోహన్,మహేష్, అమ్మాయిల విభాగంలో రోడా గ్రేస్, భావన, కార్తిక రెడ్డి, మసరాత్‌లు విజేతలుగా నిలిచారు. వీరిని తీర్చిదిద్దిన కోచ్ సుజీష్, అఫ్జల్‌కి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీయర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం ..

### కృతజ్ఞతలు తెలియజేసిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచనలతో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కొత్తగూడెం టౌన్ నుండి దాదాపుగా 30,000 మందికి పైగా భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రకాశం స్టేడియంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు ముఖ్యమంత్రికి మెమొండరం అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ నుండి 36 వార్డుల నుండి భారీ ఎత్తున విచ్చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు వార్డుల ప్రజలకు పోలీస్ సిబ్బందికి కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా 'దీపావళి మిలాన్' వేడుకలు

**హైదరాబాద్, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలో అతిపెద్ద రీజనల్ ఈవెంట్ అసోసియేషన్ తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ), తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (టీఈఎఫ్ఏ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అలంకృత రిసార్ట్‌లో కలశ ఫైన్ జ్యువెల్స్ సహకారంతో 'దీపావళి మిలన్' నిర్వహించారు. ఈ ఈవెంట్ కు అలంకృత రిసార్ట్ తో పాటు అసోసియేట్ స్పాన్సర్‌లుగా సెలెబ్రానో ఈవెంట్స్, ది హామ్లెట్ లగ్జరీ రిసార్ట్ వ్యవహరించాయి. అసోసియేషన్ నుంచి అనేక ఫ్యామిలీలు ఈ ఈవెంట్ కు విచ్చేశాయి. ఈ సందర్భంగా తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు మాట్లాడుతూ స్నేహం, బంధుత్వం, వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి వార్షిక దీపావళి మిలన్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షం
- దశాబ్దాల నాటి పోడు భూముల సమస్యను తీర్చిన సీఎం కేసీఆర్
- మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి
- ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్
- తండాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం
- పూలు.. హారతులతో ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు



**ఇల్లందు,నవంబర్ 6(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి ఈ ఎన్నికల్లో పని చేసే వారికి ఓటు వేసి ఆశీర్వదించాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కోరారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని బోయ తండా, మసివాగు, ముత్తారపు కట్ట, మాణిక్యారం, మిట్టపల్లి, రొంపేడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల నాటి పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ పరిష్కరించాడని, రాష్ట్రంలో అత్యధికంగా ఇల్లందు నియోజకవర్గంలో 48 వేల ఎకరాలకు 15,632 మందికి పోడు పట్టాలను అందించారని, నూతనంగా ఇల్లందు మండలంలో 5375 కుటుంబాలు పోడు పట్టాలు పొందాయని,పోడు పట్టాలు పొందిన రైతులకు రైతుబంధు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికీ 400 రూపాయలకే వంటగ్యాస్, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల కెసిఆర్ బీమా సౌకర్యం,సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ 3 వేల రూపాయల జీవన భృతి,ఆరోగ్య రక్ష కింద పదిహేను లక్షల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప చేస్తామని,అన్నపూర్ణ పథకం కింద రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని,రైతు బంధును 10000 నుండి 16 వేలకు ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తుందని బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గ్రామాలకు పల్లె ప్రగతి నిధుల ద్వారా సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠధామం, రైతు వేదికలను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆదరించి ఆశీర్వదించాలని మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే హరిప్రియకు గ్రామ ప్రజలు పూలతో,హారతులతో ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పీటిసి వాంకుడోత్ ఉమాదేవి, వైస్ ఎంపీపీ ధ్యాసం ప్రమోద్, కో ఆప్షన్ ఘాజి, కంభంపాటి రేణుక, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మూడో రోజు రెండు నామినేషన్లు

### నియోజకవర్గ అభివృద్ధి కోసం తనను గెలిపించాలి

**ఇల్లందు,నవంబర్ 6(కెరటం ప్రతినిధి)**

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఇల్లందు లోక్‌సభ నియోజకవర్గ స్థానంలో పోటీ చేసేందుకు సోమవారం మూడో రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ ఐ తరపున సుదిమళ్ళ గ్రామానికి చెందిన చీమల పొట్టయ్య కుమారుడు వెంకటేశ్వర్లు నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం బరిలోకి దిగానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం తనను గెలిపించాలన్నారు.

**సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసిని గెలిపించాలి**

సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రెండు పార్టీల తరపున ఇల్లందు మండలం మాణిక్యరం గ్రామానికి చెందిన మోకాళ్ళ కన్నయ్య కుమారుడు కృష్ణ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మతోన్మాది బిజెపి,రంగులు మార్చే కాంగ్రెస్, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ పార్టీలను ఓడించి ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసిని గెలిపించాలని కోరారు.





## ఆవుపేడతో ప్రమిదల తయారీపై అవగాహన

### 'ఎకో దివాస్' వర్క్‌షాప్ నిర్వహణ

**హైదరాబాద్, నవంబర్ 6, 2023:**

పర్యావరణ అనుకూల ప్రమిదల తయారీతో మహిళలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని నాగోల్‌లో సోమవారం 'ఎకో దివాస్' వర్క్‌షాప్ నిర్వహించారు. బీజేపీ జాతీయ నాయకురాలు కరుణా గోపాల్ వర్తకవి, ఇంపాక్ట్ హబ్ భాగస్వామ్యంతో ఈ వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫర్ ఫ్యూచర్ సిటీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కరుణా గోపాల్ మాట్లాడుతూ గోమయ ప్రమిదలపై అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వ్యర్థాలను తగ్గించడం, వనరులను సంరక్షించడం, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం ముఖ్యమన్నారు. ఇది 'సర్కులర్ ఎకానమీ' అనే భావనపై అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. ఆవు పేడను ఉపయోగించి ప్రమిదలను రూపొందించాలనే ఆలోచన ఒక వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతుందన్నారు. అది మహిళలకు సాధికారత కల్పిస్తుందన్నారు.



# మహిళలు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న
- కాంగ్రెస్ మహిళా నూతన కమిటీ సభ్యులకు సన్మానం



**ఇల్లందు,నవంబర్ 6(కెరటం ప్రతినిధి)**

నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ మహిళా పట్టణ, మండల అధ్యక్ష కార్యదర్శులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా గాలిపల్లి స్వరూప, మండల అధ్యక్షురాలుగా మోకాళ్ల వెంకటమ్మ, పట్టణ ఉపాధ్యక్షురాలుగా చెంచమ్మలను ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ మేరకు కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి మాట్లాడుతూ.. సమాజంలో మహిళల పాత్ర గొప్పదని,మహిళలు రాజకీయాల్లోకి చురుగ్గా పాల్గొనాలని సూచించారు.భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని,మహిళా లోకం గర్వించే విధంగా పని చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసి పార్టీ గెలుపు కృషి చేయాలని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికన సభ్యులు మాట్లాడుతూ.. నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన పోదేం వీరయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు ధన్యవాదాలు తెలిపారు. తమకు సహకరించిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క,పెద్దల రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, చీమల వెంకటేశ్వరరావు, పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దానసరి అనసూయ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్,19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న,ఎండి అక్సర్,సర్పంచ్ పద్మ, శారద, పద్మావతి, నిర్మల, సూర్యం, బడుగు సాంబమూర్తి,జెట్టి కిషోర్,గందే సదానందం, శ్యామ్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.



# సారు.. కారు.. మనదే సర్కారు

## మరోమారు అవకాశం ఇస్తే.. మరింత అభివృద్ధి

- బీమా కావాలంటే కెసిఆరే రావాలే
- బిఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమం.. అభివృద్ధి...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**మణుగూరు, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

సారు.. కారు.. మనదే సర్కారు అని, బీమా కావాలంటే సీఎం కెసిఆరే రావాలే అని, బిఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి ప్రజలకు అందుతాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పూల మార్కెట్ ఏరియా నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండు వాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కెసిఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతు న్నదన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. మహిళలకు నెలనెల రూ.3 వేలు ఇవ్వడంతో పాటు అన్నపూర్ణ పథకం కిందట రేషన్ షాపు ద్వారా సన్నబియ్యం, మహిళా సంఘాలకు మరింత బలోపేతం చేయడం సౌభాగ్య లక్ష్మీ పథకం మహిళలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఆసరా పింఛన్లు రానున్న ఐదేళ్లలో రూ.5 వేలు, దివ్యాంగుల పెన్షన్లు రూ.6వేలకు పెంపు, వ్యవసాయానికి రైతు బంధు పదహారువేలు పెంపు మహిళలకు గ్యాస్ సిలిండర్ 400కు ఆరోగ్యశ్రీ 15 లక్షలు పెంపు ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు అగ్రవర్ణ పేదలకు రాష్ట్రంలో 119 రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి పథకాలు అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పినపాక నియోజకవర్గం ఎన్నికలలో మరోసారి ఆశీర్వదించాలని, మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సాధించిందన్నారు.



# బీఆర్ఎస్‌లో చేరిన 60 కుటుంబాలు

**అశ్వాపురం, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగూడెం కొత్తూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 60 కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల పోడు భూములకు పట్టాలు రిజర్వేషన్ల పెంపు కార్యక్రమాలు చేసిన సీఎం కేసీఆర్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానని చెప్పి మాట ఇచ్చి ప్రకారమే పోడు భూములు ఇచ్చి రైతు బంధు రైతు బీమాలు అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా మ్యానిఫెస్టోలో పెంపును చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ని ఆశీర్వదించి మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు.








# ఒక్క అవకాశం ఇవ్వండి..

- ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడిగా ప్రార్థిస్తున్నా..
- నా ప్రజలకు సేవ చేద్దామని ఎన్నికల్లో పోటీ
- భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తా...
- నికార్సైన డాక్టర్‌గా ఎలా పనిచేశానో నికార్సైన ఎమ్మెల్యేగా సేవ చేసే భాగ్యం కల్పించండి
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజ్ఞప్తి
- నామినేషన్ దాఖలు చేసిన డా.తెల్లం

**భద్రాచలం, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

20 ఏండ్ల నుంచి నికార్సైన డాక్టర్‌గా ఈ ప్రాంతానికి ఎలా పనిచేశానో.. నికార్సైన ఎమ్మెల్యేగా సేవ చేసే భాగ్యం కల్పించాలని, ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడిగా ప్రార్థిస్తున్నా.. ఒక్క అవకాశం ఇవ్వాలని, నా ప్రజలకు సేవ చేద్దామని ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా భద్రాచలం నియోజకవర్గంతో అన్ని వర్గాల ప్రజలతో గత 20 ఏళ్లుగా వైద్య రంగంలో ఉండి ప్రజల సేవ చేస్తున్నానని, వైద్య సేవలతో పాటు గత మూడు పర్యాయాలుగా ప్రజలకు సేవ చేద్దామని ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతిసారి నియోజవర్గంలో తాను ఓడిపోయానని తెలిపారు. భద్రాచలం నియోజక వర్గంతో సంబంధం లేని వ్యక్తి కనీసం భద్రాచలం మూలాలు తెలియని వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించారని, ఒక అవకాశం నాకు ఇవ్వాలని కోరారు. స్థానికుడిగా ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా భద్రాద్రి పట్టణ ప్రజలను ప్రార్థిస్తున్నానని, తాను స్వతహాగా డాక్టర్ ని.. డాక్టర్ అనేవాడు పేషంట్‌కి అబద్ధాలు చెప్పడు ఉన్నటువంటి రోగాన్ని చెప్పి అట్టి జబ్బులు నయం చేస్తాడని, అలాగే భద్రాచల నియోజకవర్గంలో నేను కూడా ఎటువంటి అబద్దాలు చెప్పకుండా డాక్టర్‌గా ఏ విధంగా అయితే ప్రజలకు సేవ చేశాను అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు కూడా నికార్సైన డాక్టర్‌గా నికార్సైన భవిష్యత్తు ఎమ్మెల్యేగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆకాంక్షించారు. భద్రాచలంలో తెలంగాణ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసింది అని చెప్పే ప్రజలకు ఒక్క సారి అవకాశం ఇస్తే భద్రాచలం సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తానని, డాక్టర్ తెల్లం వెంకట్రావుగా నా హామీ ఇస్తున్నానని తెలిపారు.



## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**ఇల్లందు,నవంబర్6(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ప్రవేశం ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు ఇల్లందు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తనిఖీలు నిర్వహించారు.సోమవారం నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు,టేకులపల్లి మండలాల్లోని కళ్యాణ మండపాలు, రైస్ మిల్లులు,రూఫ్ టైల్స్ ఫాక్టరీస్,పౌల్ట్రీ ఫార్మ్స్,ఫార్మ్ హౌస్‌లను తనికి చేసి అనధికారిక మద్యానికి ఆశ్రయంగా నిలవోద్దని అవగాహన కల్పించారు. విరుద్ధంగా నిబందనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్సై రమాదేవి,గోవర్ధన్,హెడ్ కానిస్టేబుల్,సిబ్బంది పాల్గొన్నారు.